# 17th ASEAN-India Summit

November 11, 2020

# ఆసియాన్-భారత్ 17వ సదస్సు

నవంబర్ 11, 2020

1. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, వియత్నాం ప్రధాన మంత్రి గౌరవనీయ నిగుయాన్ సువాన్ ఫూస్తో కలిసి 12 నవంబర్ 2020న జరగనున్న ఆసియాన్-భారత్ 17వ సదస్సుకు సహ-సారథ్యం వహించనున్నారు. ఆసియాన్ కూటమికి చెందిన మొత్తం 10 దేశాలకు చెందిన నేతలు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఈ సదస్సు ఆన్లైన్లో జరుగుతుంది.

2. ఆసియాన్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం స్థితిగతులను ఈ సదస్సు సమీక్షించనుంది, అలాగే అనుసంధానత, మారిటైమ్ సహకారం, వాణిజ్యం మరియు వ్యాపారం, విద్య అలాగే సామర్థ్య నిర్మాణం తదితర కీలక రంగాల్లో సాధించిన పురోగతిని పరిశీలించనున్నారు. ఆసియాన్-భారత్ మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు తగిన మార్గాలపై నేతలు చర్చించనున్నారు. అలాగే ఈ సందర్భంగా ఆసియాన్-భారత్ కార్యాచరణ ప్రణాళిక (2021-2025)కు ఆమోదం అంశాన్ని కూడా ప్రస్తావించనున్నారు. కోవిడ్-19, మహమ్మారి తదనంతర ఆర్థిక రికవరీ అలాగే ప్రధానమైన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ పరిణామాలను కూడా ఈ సదస్సులో చర్చించనున్నారు.

3. భారత్ మరియు ఆసియాన్లు అత్యున్నత స్థాయిలో చర్చల్లో నిమగ్నమయ్యేందుకు ఆసియాన్-భారత్ సదస్సు సదవకాశాన్ని కల్పించనుంది. గతేడాది నవంబర్లో బ్యాంకాక్లో జరిగిన ఆసియాన్-భారత్ 16వ సదస్సుకు ప్రధాన మంత్రి హాజరయ్యారు. ఈ ఆసియాన్-భారత్ 17వ సదస్సు, ఆయన హాజరయ్యే 8వ ఆసియాన్-భారత్ సదస్సు అవుతుంది.

4. సహకారాత్మక భౌగోళిక పరిస్థితులు, చారిత్రత్మక మరియు నాగరిక సంబంధాల బలమైన పునాదుల ఆధారంగా ఆసియాన్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం నిలదొక్కుకుంది. భారత్ అనుసరిస్తున్న'యాక్ట్ ఈస్ట్' పాలసీ, ఆసియాన్ కేంద్రీకృతానికి తార్కాణంగా నిలుస్తోంది, ఆసియాన్‌తో భారత్‌కు ఉన్న సంబంధాల ప్రాధాన్యతను ఇది ప్రతిబింబిస్తోంది.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 11, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.